ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 25 మార్చి, 2024, పేజీలు 08


## గడప గడపకి కాంగ్రెస్ ప్రచార పత్రాలను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**భైంసా,మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం ముమ్మరం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క భైంసాలో జరిగిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క,ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ లు మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని యువజన కాంగ్రెస్ నేతలకి పిలుపునిచ్చారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీ లు నిత్యవసరాల ధరలు పెంచి ప్రజల పై భారం పడేలా చేసాయి అని అన్నారు.అలాగే ప్రజలు ఆ రెండు పార్టీలను నమ్మరని,కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకి పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి సీతక్క నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు,మాజి ఎమ్మెల్యేలు నారాయణరావు పాటిల్,విఠల్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ గడప గడప ప్రచార పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి,ముధోల్ అసెంబ్లీ అధ్యక్షులు ఆలూరు ప్రశాంత్ దేవిదాస్,ఎన్ఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అంజాద్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజనంద్ పటేల్,మహేష్,అత్మారం,లవకుష్,మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాలు

**నిర్మల్ ప్రతినిధి మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం అక్కపూర్ గ్రామ సమీపంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నిర్మల్ జిల్లా కేంద్రం నుండి వేద పండితుల ఆధ్వర్యంలో భాజా భజంత్రీల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. గణపతి హెూమం, జలాధి వాస తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది

**- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం - జనసమితి ప్రో. కొండడరాం**

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

ఖానాపూర్ మండలంలోని జెకే ఫంక్షన్ హాల్ లో ఆదివారం జనసమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కడపత్రి తిలక్ రావు అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తరువాయి...4లో



## సత్ప్రవర్తనతో నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. వి. రమేష్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**



సత్ప్రవర్తనతో నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సబ్ జైల్ లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జైల్ సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్ తో కలిసి హాజరై ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఖైదీలు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో ప్రశాంతమైన జీవనం గడపాలని అన్నారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో తప్పులు చేసి జైలులో ఉన్నవారు న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేనివారు న్యాయ సేవాధికార సంస్థ నుండి ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రతిరోజు ధ్యానం చేస్తూ సత్ప్రవర్తనతో దైవం పట్ల భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్య సేవలు అందించాలని తెలిపారు. బ్రహ్మకుమారి ఆర్తి ఖైదీలకు రాజయోగ మెడిటేషన్ పై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనక్ ప్రసాద్ ను సన్మానించిన కాంటాక్ట్ కార్మికులు





**శ్రీరాంపూర్, మార్చ్ 24, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ డివిజన్ లోని వివిధ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ గా నియమితులు అయినా బి జనక్ ప్రసాద్ ని శనివారం సాయంత్రం తన నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న చాలీచాలని జీతాలతోటి పనిచేస్తున్నప్పటికీ కొంతమంది కాంట్రాక్టర్లు జీతాలు సమయానికి ఇవ్వకుండా కార్మికుల జీవితాలతోటి చెలగాటమాడుతున్నారని,కాంటాక్ట్ కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని అలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జనక్ ప్రసాద్‌కి ఇచ్చిన మెమరాండంలో పేర్కొన్నారు. అలాగేకార్మికులకు పిఎఫ్ కట్టకుండా పని చేపించుకుంటు, ప్రమాదం జరిగిన కాంటాక్ట్ కార్మికులకు నష్టపరిహార విషయంలో చాలా అన్యాయంచేస్తున్నారని, ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చాలా తక్కువ నష్టపరిహారం చెల్లించి కాంటాక్ట్ కార్మికుల యాక్ట్ ప్రకారంగా కాంట్రాక్టర్లు నడుచుకోవడం లేదని వారు పేర్కొన్నారు. అనంతరం ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల గూర్చి ప్రభుత్వంతో మాట్లాడి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని భవిష్యత్ లో కార్మికుల కు విద్యా,వైద్యము,ఉండేందుకు క్వార్టర్స్ సింగరేణి యాజమాన్యం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని కాంట్రాక్టర్లతో మాట్లాడి జీతాలు పెంచే విధంగా కృషి చేస్తానని కాంటాక్ట్ కార్మికులను భవిష్యత్తులో గౌరవంగా బతికేందుకు అన్ని రకాల విధి విధానాలను మార్పు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టి యూసి శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, జాతీయ సమితి సభ్యులు సిహెచ్ భీమ్ రావు,కేంద్ర కమిటీ నాయకులు రమేష్,కాంటాక్ట్‌కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసిన గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు



**తలమడుగు,మార్చి24,సూర్య మేజర్ న్యూస్** ఉద్యోగులంతా ఏకమై జన్మనిచ్చిన తల్లి లాంటి గ్రామానికి ఏదో ఒకటి చేయాలని గ్రామ ఉద్యోగులు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసి ఎంతోమంది భవిష్యత్తు విద్యార్థులను ఉద్యోగులుగా తయారు చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ ఉద్యోగుల సంఘం సభ్యులను ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్ అభినందించారు. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన



ప్రభుత్వ ఉద్యోగులు అంతా ఒక్కటై గ్రామంలో గల యువకుల కోసం విద్యార్థుల కోసం ఆలోచించి వాళ్ళ సహకారంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించిన గ్రామానికి తోడుగా ఉంటామని ప్రభుత్వ ఉద్యోగులు యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముడుపు కేథరేశ్వర్ రెడ్డి ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు నాగోరావు పాటిల్ బరంపూర్ గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల మురళీధర్ ప్రధాన కార్యదర్శి ముజిబుల్ రహమాన్ సభ్యులు నారాయణరెడ్డి, నగేష్, విజయ్ కుమార్,నరసింహులు, హరికాంత్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి అండగా ఎన్ఆర్ఐ

**ఖానాపూర్ ,మార్చి24,సూర్య మేజర్ న్యూస్ :** ఓ నిరుపేద కుటుంబం కూతురి పెండ్లి చేసేందుకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐలు ఆర్థికంగా ఆదుకొని సహాయం చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌కు చెందిన నిమ్మల లక్ష్మి తన భర్త వారిని వదిలివేయటంతో గ్రామంలోనే కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. తన కూతురు రిషిక వివాహం చేసేందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతు, పెళ్లి సంబంధం కుదిరినప్పటికి వివాహం ఎలా చేసేదని మదనపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఇజ్రాయిల్ దేశంలో ఉన్న ఖానాపూర్ కు చెందిన గొల్లవత్తుల రాజేశ్వర్ అక్కడే ఉంటున్నా తెలంగాణ మిత్రుల సహాయం తో వెంటనే 50 వేల రూపాయలు జమచేసి ఆ కుటుంబానికి ఆదివారం ఇక్కడి మిత్రులతో అందజేశారు. దీనితో సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు ఎంతగానో ఆనందించారు. ఎన్ఆర్ఐ రాజేశ్వర్ ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిప్ప దేవన్న, గడుదాసు రవి చరణ్, మహేష్, నర్సయ్య, నాగరాజు,సునిల్,చంద్రగిరి శేఖర్,శ్రీనివాస్,నరేష్, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్** ఆర్టీసీ నిర్మల్ డిపో లో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యములో డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబరచిన కండక్టర్ డ్రైవర్‌లకు ప్రశంషా పత్రం నగదుతో రీజినల్ మేనేజర్ శ్రీ సాలోమన్ సత్కరించారు. డీజిల్ ఆదాచేసిన డ్రైవర్లు,డిపో కు అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లను అభినందించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎప్రిల్ నెల మనకు కీలకం పెళ్లిలు ఉన్నందున ప్రయాణికుల రద్దీ పెరుగుతుంది కావున మనం బస్సులు చాలా తిప్పవలసి ఉంటుంది. అలాగే ఎండలు విపరీతంగా ఉంటాయి కావున మంచి విశ్రాంతి తీసుకుని మంచి ఆహారం తీసుకుని డ్యూటీలు చేయాలి. బయటి తినుబండారాలు తిని ఆరోగ్యం పాడుచేసుకోవద్దు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు సూచలను పాటించాలని ఆయన కోరారు. అనంతరం దీర్ఘకాలంగా సిక్ లీవ్ లో ఉన్న డ్రైవర్ కండక్టర్లను పిలిపించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఆర్ ఎం.ఓ. ప్రణీత్,డిప్యూటీ ఆర్.ఎం.(ఎమ్) ప్రవీణ్ కుమార్ డిపోమేనేజర్ ప్రతిమరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్(ఎమ్)నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్...!

**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్** నిర్మల్ జిల్లా నాయకులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నిర్మల్ మాజీ మండల అధ్యక్షులు అయిండ్ల పోశెట్టి, మంజులాపూర్ మాజీ సర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించారు.



## పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులుగా
# గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులుగా మాజీ కేంద్ర మంత్రివర్యులు కాకా జి. వెంకట స్వామి మనవడు విద్యావేత్త గడ్డం వంశీ కృష్ణ ను బారీ మెజార్టీతో గెలిపించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బన్న లక్ష్మన్ దాస్ ప్రజలకు విజ్ఞాపి చేశారు. కాకా కుటుంబం కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేసిందని అన్నారు. కార్మికులకు పదవి విరమణ అనంతరం పెన్షన్ విధానాన్ని అమలు చేసి నేడు వారి జీవితాల్లో వెలుగులు నింపారు, సింగరేణి నష్టాల్లో ఉంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా మాఫై సీజేపించిన ఘనత వారికి ఉంది. రైతులకు అందుబాటులో ఎరువుల పరిశ్రమలను తిరిగి ప్రారంభించేలా కృషి చేశారని, విద్య, వైద్య, సేవ కార్యక్రమాలలో వారి సహకారం మరువలేనిది, విశాఖ



ట్రస్టు ద్వారా పాఠశాల లకు మౌలిక వసతులు, భవనాల నిర్మాణం, పుస్తకాలు, బెంచీ లను అందచేసి విద్య వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని,మంచి నీటి సమస్యలను నిర్మూలించేందుకు బోరు బావులను,ట్రాంకర్ల ద్వారా అందించారని పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ ని బారి మెజారిటీ తో గెలిపిస్తే ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగైతాయని, విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని బన్న లక్ష్మన్ దాస్ అన్నారు.

# భీముని వైష్ణవి మృతికి కారణమైన లెక్చరర్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

**- లెక్చరర్ మాలతి, లెక్చరర్ నాగరాజులను వెంటనే సస్పెండ్ చేసి విధుల నుంచి తొలగించాలి - విద్యార్థులకి వీరి నుంచి రక్షణ కల్పించాలి - మృతి చెందిన విద్యార్థిని వైష్ణవికి న్యాయం చేయాలి - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్**




**బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:** ఈ నెల 14వ తేదీన లెక్చరర్ మాలతి సమయానికి క్లాస్ తీసుకోకపోవడంతో వైష్ణవి తన తోటి విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా క్లాస్ రూంలో కేక్ కట్ చేయించడం వలన వైష్ణవి అనే విద్యార్థిని వేదింపులకు గురిచేశారు. దీంతో మనోవేదనకు గురైన వైష్ణవి ఈనెల 17వ తేదీన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు వైష్ణవిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైష్ణవి 21వ తేదీ రాత్రి సమయంలో మృతి చెందింది. దీనికి కారణం అయిన లెక్చరర్ మాలతి, లెక్చరర్ నాగరాజులను వెంటనే సస్పెండ్ చేయాలి. మృతి చెందిన విద్యార్థి వైష్ణవికి న్యాయం చేయాలి. గతంలో ఈ లెక్చరర్ పై సరిగా క్లాస్ తీసుకోకపోవడం మరియు వేదింపులు చేస్తున్నారు అని ఏన్నో కంప్లైంట్ ఉన్నా వీరిపై ఏటువంటి చర్యలు తిసుకోపోవడం గమనర్హం. వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థుల ప్రాణాలు అంటే విలువ లేదా అని ఏబీవీపీ ప్రశ్నిస్తా ఉంది. ఈ ఇద్దరి లెక్చరర్ల వేధింపుల వలన చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి మానసిక వేధింపుల నుంచి విద్యార్థులను రక్షణ కల్పించాలి. ఇప్పటికైనా ప్రిన్సిపల్ స్పందించి ఇద్దరు లెక్చరర్ పై సస్పెండ్ చేసి విధుల నుంచి తొలగించాలి అని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో వచ్చే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ వారిని వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేస్తుంది అని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ప్రకటించడం హర్షణీయం



**బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సమావేశం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటిచడం హర్షనీయం పెద్దపల్లి పార్లమెంటు అంటేనే కాక కుటుంబం గుర్తుకువస్తుంది కాక కుటుంబం పెద్దపెల్లి పార్లమెంట్లో చాలా అభివృద్ధి చేసింది పెద్దపల్లి పార్లమెంటులో ఎక్కడ అభివృద్ధి చూసిన కాకా కుటుంబం చేసిన పనులే గుర్తుకొస్తాయి దాదాపు వందల కోట్లతో జైపూర్ పవర్ ప్లాంట్ కావచ్చు గోదావరిఖని ఎఫ్ఫీఐ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం పేద వాళ్ళందరికీ బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పి మోసం చేసింది బిజెపి పార్టీ మతం పేరుతో ద్వేషం ఈర్ష అసూయ లాంటి అనుబాంబు కంటే ప్రమాదకరమైనటువంటి మనుషులను తయారు చేస్తూ దేశంలో కుల మతాలకు అతీతంగా కలిసి ఉన్నా ప్రజలను విడదీస్తూ కుర్చీల కోసం పాటుపడుతున్న పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి, జిల్లా సెక్రెటరీ గెల్లి జయరాం, రొడ్డ శ్యామ్, మత్తమారి జగన్, అన్వర్ ఖాన్, మంతెన కొమురయ్య, రామగిరి శ్రీను, మంతెన మల్లేష్, జనగామ మల్లేష్, రాజరత్నం, వెంకటస్వామి, బండి లక్ష్మణ్, రాజబ్రహ్మం, రేగుంట రాజలింగు, కాసర్ల యాదగిరి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మావోయిస్టులకు సహకరించి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..డీఎస్పీ సదయ్య



**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

యువత, గ్రామ ప్రజలు మావోయిస్ట్ లకు సహకరించి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8గంటలకు వాంకిడి మండలంలోని వెల్లి, లక్ష్మీ పూర్ మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో వాంకిడి సిఐ శ్రీనివాస్, వాంకిడి ఎస్సై సాగర్,సిఆర్పి. బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మావోయిస్ట్ లు సంచరించే అవకాశం ఉందని, అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి,సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలనీ, పేర్కొన్నారు. యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని అన్నారు..కమ్యూనిటీ పోలీసింగ్ వల్ల ప్రతి మారుమూల గిరిజన ప్రాంతాల్లో పోలీసులు అందుబాటులో ఉంటున్నారని, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలి లేదా డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయాలని కోరారు. పోలీసులకు వివరాలు అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని పేర్కొన్నారు. అలాగే ఇటీవల వ్యవసాయ పొలాల్లో పంటలకు రక్షణగా అటవీ జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలను అమర్చుతున్నారు. అమర్చిన విద్యుత్ తీగలు తగిలి కొందరు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. కావున ఎవరూ కూడా విద్యుత్ తీగలు అమర్చవద్దని తెలియజేశారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చినట్లైతే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే యువకులు గంజాయి గుట్కా సిగరెట్ కు బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా గంజాయి పండించిన,అమ్మిన వారి వివరాలను పోలీసులకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.

# ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**జైనూర్,మార్చ్ 24 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి పల్లెల్లో ఘనంగా కామ దహన వేడుకలు జరుపుకున్నారు. పచ్చని ప్రకృతి వనంలో ఆదివాసుల హోలీ పండుగ వేడుకలు ఎంత దూరం ఉన్నా హోలీ పండుగకు తమ ఊరుకు విచ్చేస్తున్న ఆదివాసి కుటుంబం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్నాపూర్ గ్రామంలో హోలీ పండుగ ఎంతో సాంస్కృతి



సాంప్రదాయాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీలు ఈ హోలీ పండుగకు తమ పచ్చని అడవి దేవతకు తమ యొక్క సాంప్రదాయాలతో ఆచార వ్యవహారాలు పాటిస్తూ ఉదయం నుంచే గ్రామాలలో పండుగ వాతావరణం ఏర్పడుతుంది. యువకులంతా కలిసి గ్రామం నుంచి అడవికి వెళ్లి వన దేవతకు పూజలు నిర్వహించి ,రెండు వెదురు బొంగులను తెచ్చి వాటిని గ్రామ పటేల్ ఇంట్లో ఉంచుతారు. అనంతరం ప్రతి కుటుంభం నుంచి కుడకలు ,చక్కెర హారాలు జమచేసి వాటిని వెదురు భోంగులకు కట్టి ఊరి పొలిమేరలో దహనం కొరకు డోలు వాయిస్తూ తీసుకొని వెళ్తారు. వెదురు భోంగులకు మాతరి మాత్రల్ అని గొండి భాషలో పిలుస్తారు. వాటికి గారెలు ,ఉల్లిపాయలు ,వంకాయలు ఇతర నవధాన్యాలతో తయారుచేసిన వాటితో అలంకరణ చేసి ,వెదురు బొంగులకు కడతారు. ఇలా ఆదివాసీల సాంప్రదాయం ఊరి పొలిమేరలో రెండు వెదురుబొంగులను ఏర్పాటు చేసి కామ దహనం చేస్తారు. దానికి నేడు వారు దురడిగా పేరు పెట్టి పిలుస్తారు. మరుసటి రోజు మోదుగ పువ్వు కలిపి రంగు తయారుచేసి వాటితో రంగులు చల్లుకుంటూ వారి యొక్క ఇంటింటికి వెళ్లి నవధాన్యాలు సేకరిస్తారు. ఇలా ఆదివాసి సాంస్కృతి సంప్రదాయాల హోలీ పండుగ వేడుకలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ హన్మంతరావు ,కరొబారి జగన్నాథ్ రావు ,దంబి లచ్చు, మాజీ సర్పంచ్ తులసిరామ్ లాల్ ,సావ్ రాము, కేశవ్ రావు, ఉదేయ్ కుమార్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల హోలీ సంబరాలు

**లక్ష్మణ చాంద మార్చి 24,సూర్య మేజర్ న్యూస్:**

లక్ష్మణ చాంద మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులను పూసుకుని ఆనందంగా శాంతియుతంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ప్రజలంతా హోలీ పండుగను ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

సోమవారం 25 మార్చి 29,2024

# రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది - జనసమితి ప్రొ. కొండడరాం

( మొదటి పేజీ తరువాయి )



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం అభ్యర్థిని బారి మెజారిటీ గెలిపించాలన్నారు. మన గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నీచ్చారు. ఖానాపూర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డిగ్రీ కాలేజ్, గిరిజన యూనివర్సిటీ , పోడు భూముల, సమస్యలను డి 27.28 కెనాల్ సమస్య ను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆ సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

### అలేఖ్య కుటుంబాన్ని పరామర్శించిన కోదండరాం

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని అంబెడ్కర్ నగర్ కాలనీకి చెందిన చెట్పల్లి అలేఖ్య అనే యువతిని ప్రేమ పేరిట వెంబడించి నడిరోడ్డుపై అత్యంత దారుణంగా నరికి చంపడం చూస్తే హంతకుడిలో క్రూరత్వానికి నిదర్శనమని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం మధ్యాహ్నం అంబేద్కర్ నగర్లోని అలేఖ్య నివాసానికి వచ్చిన కోదండరాం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అలేఖ్య హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హంతకుడు చేసిన విచక్షణ రహిత దాడిలో తీవ్రంగా గాయపడిన మరో యువతీ జయశీల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అలేఖ్య హత్య కేసులో నిందితులు శ్రీకాంత్ సహ మరో ఇద్దరిని కఠినంగా శిక్షించాలంటే కచ్చితంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జయశీల ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆమెకు భవిష్యత్తులో న్యాయం జరిగేలా తన వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. హత్య జరిగిన తీరు, అలేఖ్య కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య ప్రొఫెసర్ కోదండరాం నకు వివరించారు. ఆయన వెంట మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు భుజంగరావు, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు విజయకుమార్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు తిలక్ రావు, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాంతి మోహన్ రెడ్డి,సర్దార్ వినోద్,మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శి లు దుర్మ,గౌనె శ్రీనివాస్ ,బెనహర్ సిరాజ్, రాజేశ్వర్ రెడ్డి ,లింగన్న, తదితరులున్నారు.

# ప్రజల భద్రత ,భరోసా కల్పించేందుకే పోలీసు కవాతు- డీఎస్పీ సదయ్య

**వాంకిడి, మార్చి 24,సూర్య మేజర్ న్యూస్,**

లోక్ సభ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించటానికి వాంకిడి మండల కేంద్రంలో పోలీసు కవాతును నిర్వహించినట్లు ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య పేర్కొన్నారు. 50 కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఆదివారం ఉదయం 10గంటలకు వాంకిడి మండల కేంద్రంలోని వీధుల గుండా కవాతును నిర్వహించారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్,సీఆర్పీఎఫ్ కమాండెంట్ , పోలీసులు పాల్గొన్నారు.



# ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2 లక్షలు పట్టుకున్న పోలీసులు

**తలమడుగు,మార్చి24,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఎలక్షన్ నిబంధనలు పెట్టిన సంగతి తెలిసిందే ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేల కంటే పైగా డబ్బులు తీసుకెళ్తే పోలీసులు స్వాధీన పరుచుకుంటారని



రూరల్ సీఐ కె. పనిధర్ ఎస్సై ధనశ్రీ పేర్కొన్నారు. తలమడుగు మండలంలోని అంతర్ రాష్ట్ర రహదారిపై మహారాష్ట్ర తెలంగాణ ఆనుకొని గల లక్ష్మంపూర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను పనికి చేయగా ఆదివారం ఎంహెచ్ 26సిఈ 7458 హైండై అల్కాజర్ గల వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా నాందేడ్ గ్రామానికి చెందిన ముక్తర్ జగిర్దర్ రూ.2 లక్షలు తీసుకు వెళుతుండగా ఆధారాలు ఇలాంటివి లేకపోవడంతో ఆ డబ్బులను పోలీసులు స్వాధీనపరచుకున్నారు. ఈ వాహనాల తనిఖీలు రూరల్ సీఐ పనిధర్, తలమడుగు ఎస్ఐ ధనశ్రీ, ఎస్ఎస్ టీం మాణిక్ ప్రభు, ఎఎస్ఐ సురేందర్, ఏఆర్ఎస్సి దత్తు ఏఆర్పిసి శేషారావు లు ఉన్నారు.

# శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలు

**భైంసా,మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ముందస్తు హెూలీ పండుగను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఒకరినొకరు



రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు జిలకరి రాజేశ్వర్ మాట్లాడుతూ హానికర రసాయన రంగులను వాడకుండా విద్యార్థులు సంప్రదాయ రంగులతో హెూలీ పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానాచార్యులు గంగాధర్,కిసాన్ గల్లి సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు నామాల భోజన్న, కుబీర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానాచార్యులు హన్మండ్లు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి



**భైంసా,మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి ఆదివారం మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సీతక్క ఆయనకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రజక సంఘాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందనే ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదోల్ నియోజకవర్గ మాజి ఎమ్మెల్యేలు భోస్లే నారాయణరావు పటేల్,జి.విట్టల్ రెడ్డి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు




**గుడిహత్నూర్ మార్చి 24 మేజర్ సూర్య న్యూస్**

రాబోయే లోకసభ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా వాతావరణంలో స్వచ్ఛంగా నిర్వహింగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉద్దేశంతో ఆదివారం అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఉట్నూర్ డీఎస్పి నాగేందర్, ఆధ్వర్యంలో పోలీస్, సిబ్బంది కేంద్ర బలగాలతోమండల కేంద్రంలోని వీధి లగుండా పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఇచ్చోడా సిఐ భూమేష్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల కేంద్రంతో పాటు గ్రామాలలో అసంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడవద్దని బెల్ట్ షాపులు నిర్వహించ రాదని గొడవలకు తావు లేకుండా పోలీసులు పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేస్తారని తెలిపారు ఎన్నికల సజావుగా జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల కమాండెంట్ బాసూ, ఏ ఎస్ ఐ బలిరాం స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు

**బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో రెవ సి హెచ్ ఆశోక్, పాస్టర్ల ఆధ్వర్యంలో ఈస్టర్ మరియు గుడ్ ఫ్రైడే కి ముందు వచ్చే మట్టల ఆదివారం రోజున యేసుప్రభువు యెరూషలేములో జయోత్సవముతో ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఊరేగింపుతో పాటలతో గుడి ప్రదక్షిణం చేసి ఆరాధన జరిపించారు. భక్తి శ్రద్దలతో దైవ భక్తులు ప్రజలు అనేకులు పాల్గొని ఆరాధించారు.



## -ప్రశాంత వాతావరణంలో హెూళీ పండుగను నిర్వహించాలి



**వాంకిడి, మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

మండల ప్రజలకు పోలీసు వ్యవస్థ తరపున శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై సాగర్. ఈ సందర్భంగా మండల ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హెూలీ పండుగను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించివాహనాలను నడపడం చేయడం, చట్టరీత్యా నేరమని తెలియజేశారు. మండల ప్రజలు సురక్షితమైన రంగును వాడి పండుగను నిర్వహించాలని సూచించారు. యువత హెూలీ పండుగ జరుపుకున్న అనంతరం చెరువులలో, లోతట్టు ప్రాంతాలలో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని అన్నారు.

## ఘనంగా కామధహనం

### - అదివాసి గిరిజన గ్రామాలలో సంస్కృతి సంప్రదాయాలతో దురాడి పండుగ




**సిరికొండ మార్చి 24 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంతో పాటు కోసు పటేల్ గూడ రాయిగూడ జాకిర్ గూడ సుంకిడి రాజెంపేట తిమ్మాపూర్ లచ్చింపూర్ సోన్ పల్లి సూర్య పెట్ వివిధ గ్రామాల్లో ఆదివారం కామధహనం పండుగా ఘనంగా జరుపుకున్నారు అదివాసి గిరిజన గ్రామాలలో సంస్కృతి సంప్రదాయాలతో దురాడి కామదాహనం చేశారు ఈ సందర్భంగా కుమరం రావుజీ పటేల్ మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న దురాడి పండుగ అదివాసి సంస్కృతి సంప్రదాయాలతో రీతిలో ప్రతి సంవత్సరం ఊరు పటేల్ ఇంటి కుర్చుని ప్రతి ఇంటి నుంచి ఒకటి కొబ్బరి రెండు హెూరాలు తీసుకోని వచ్చి పటేల్ ఇంటి వద్ద నైవేద్యాలతో తిప్పిహెూరాలు గారెలు ఉల్లి ధాన్యాలు తదితర వాటితో కామధహనం చేస్తామని అన్నారు మరుసటి రోజు గ్రామాల్లో హెూళీ కామధహనం పండుగా ఘనంగా నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరేగ వాగు, కార్బారి కుమరం కోసెరావ్, కుమరం యాదవ్ రావ్, పెందుర్ లక్ష్మణ్, లింబరావ్, జంగు కటోడ, పెందుర్ ఆనందరావు, చందు, సూర్య బాన్, శివకుమార్, జనార్ధన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ డైరీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**తలమడుగు,మార్చి24,సూర్య మేజర్ న్యూస్**

70వ జన్మదిన వేడుకలు సొంత గ్రామంలో చేరుకోవడం నాకెంతగానో సంతోషంగా ఉందని మాజీ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామంలో గల లోక భూమ రేడ్డి సొంత గ్రామంలో ఆయన పుట్టినరోజు వేడుకలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు శాలవలతో సత్కరించి పూల బొకేలు ఇస్తూ గిఫ్టులు అందజేస్తూ యువకులు గ్రామస్తులు నాయకులు మాజీ డైరీ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాపగా ఎన్నో సేవలు అందించిన ఆయన మా గ్రామంలో జన్మించడం అదృష్టమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతారెడ్డి మండల నాయకులు కేదారేశ్వర రెడ్డి సీఈవో శ్రీనివాస్ గంగాధర్ గంగన్న నాయకులు వెంకటేష్ ప్రకాష్ ఆశన్న పోచన్న రవికాంత్ యాదవ్ గ్రామస్తులు ఆయా పార్టీల నాయకులు అనుచరులు తదితరులున్నారు.



సూర్య www.suryaa.com



# కడెం ప్రాజెక్టు గేట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - ప్రాజెక్ట్ కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
### - టీజీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం




**కడెం,మార్చి 24, మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం ప్రాజెక్టు ను టిజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం సందర్శించారు. కడెం ప్రాజెక్టు పై కొనసాగుతున్న మరమ్మతుల పనులను పరిశీలించి, ప్రాజెక్టు యొక్క స్థితిగతుల గురించి ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్టుకు రెండుసార్లు ముప్పు వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే కడెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు.అదేవిధంగా కడెం ప్రాజెక్టుకు ముప్పు రాకుండా కడెం ప్రాజెక్టు పైన ఒక రిజర్వాయర్ నిర్మిస్తే కడెం ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం సస్యశ్యామలమవుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కోదండరాం తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## హెలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి..జైనూర్ ఎస్సై సందీప్ కుమార్

**జైనూర్ మార్చ్ 24 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ ప్రజలకు హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని జైనూర్ ఎస్సై సందీప్ కుమార్ సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అన్నారు.

## మంచిర్యాల వివేకవర్ధిని కళాశాలలో ముందస్తు హెూలీ సంబరాలు

**మంచిర్యాల, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ డా చంద్రమోహన్ గౌడ్ ఉదారి ఆధ్వర్యంలో ముందస్తు హెూలీ సంబరాలను ఆనందర్ణవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతి యువకులు ఒకరికోకరు శుభాకాంక్షలు తెలుపుకొని సహజమైన రంగులు చల్లుకుని హెూలీ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. దీంతో కళాశాల ఆవరణ రంగులమయంగా మారింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ ప్రకృతిలో వ్యక్తమయ్యే నవ చైతన్యానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని, హెూలీ పండుగ విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. గత మూడేళ్లుగా కరోనా కారణంగా పండగకు దూరం అయిన యువత ఈ సారి చిన్నా పెద్ద తేడా లేకుండా పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## హెూలీ పండుగను సాంప్రదాయాలతో నిర్వహించుకోవాలి - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
### - మద్యం సేవించి వాహనాలు నడపరాదు - లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**ఆదిలాబాదు రూరల్,మార్చి24,సూర్య మేజర్ న్యూస్**



హెూలీ పండుగను సాంప్రాదాయలతో,ప్రశాంతంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలకు పోలీసు వ్యవస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు.

## వరంగల్ ఎంపీ స్థానాన్ని లేదా కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని మాదిగ జేపసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలి
### - మాదిగ జేపసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్



**ఆదిలాబాదు రూరల్,మార్చి24,సూర్య మేజర్ న్యూస్**

వరంగల్ ఎంపీ స్థానాన్ని లేదా కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలని మాదిగ జేఏసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంతో పాటు మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం గత దశాబ్దాలుగా ఎన్నో సేవలు అందిస్తున్న డాక్టర్ పిడమర్తి రవికి వరంగల్ ఎంపీ స్థానం లేదా కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానం కేటాయించాలని కోరడం జరిగింది. గత ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ ఉన్న స్థానాలలో మాదిగలకు కేటాయించకుండా ఎంతో అన్యాయం చేశాయని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగ ఉపకులాలకు రాజకీయంగా అభివృద్ధి చేస్తాయని పూర్తిస్థాయి నమ్మకం ఉంది కాబట్టి ఈ రెండు స్థానాలలో ఏదో ఒక స్థానాన్ని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కి కేటాయించాలని కోరడం జరిగింది.

## గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

**సోన్, మార్చి 24 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని కడ్తాల్ గ్రామంలో గొర్రెల మందపై శనివారం రాత్రి వీధి కుక్కలు దాడి చేయడంతో తొమ్మిది జీవాలు మృత్యువాత పడగా మరికొన్ని జీవాలకు గాయాలయ్యాయి. కడ్తాల్ గ్రామానికి చెందిన భూమేష్ అనే గొర్రెల కాపరి తన ఇంటి సమీపంలో గొర్రెల మంద ఏర్పాటు చేసుకున్నాడు. శనివారం అర్థరాత్రి ఒంటి గంట సమయంలో వీధి కుక్కలు మందలో చొరబడి గొర్రెలపై దాడి చేయడంతో అవి మృత్యువాత పడ్డాయని బాధితుడు బోరున విలపించారు. ఆదివారం విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారి మహేష్ కడ్తాల్ గ్రామానికి వచ్చి గాయాలైన గొర్రెలకు చికిత్స అందించారు. బాధితుడు వీధి కుక్కల బెడదను లేకుండా చేయాలని, తనకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేటట్లు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వేడుకున్నాడు.

## సోన్ లో చలివేంద్రం ప్రారంభం

**సోన్, మార్చి 24 సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో సురేష్ ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంకు ఆయా గ్రామాల నుండి వచ్చి వెళ్లేవారు అధికంగా ఉండడం వల్ల వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించామని ఎంపీడీవో సురేష్ అన్నారు. ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండా చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ మీటింగ్ హాల్లో వేసవికాలంలో నీటిని అధికంగా త్రాగాలని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీం,పిహెచ్ సి సిబ్బంది, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక నాయకుల తీరుపై జర్నలిస్టుల నిరసన



**నిర్మల్ ప్రతినిధి మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో స్థానిక గౌరీ శంకర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరైనారు. అయితే ఈ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మీడియాకు సరైన గౌరవం దక్కలేదంటూ, కనీసం మీడియా పాయింట్ ఏర్పాటు చేయకుండా ప్రోగ్రాంను కండక్ట్ చేసేలా నాయకులు వ్యవహరించారంటూ, ఇలాంటి ఘటన జర్నలిస్టులకు అవమానం అంటూ, పలువురు మీడియా సోదరులు జర్నలిస్టులు వాపోయారు జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రోగ్రాంను బై కాట్ చేశారు. నేడు ఇదే సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అనుచరులు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో మాదిరి మీడియాకి సరైన గౌరవం దక్కకుంటే సహించేది లేదంటూ...పలువురు జర్నలిస్ట్ లు వాపోయారు.

## ఔషధాల ధరలు తగ్గించి జీఎస్టీ ఎత్తివేయాలి

**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

ఫార్మ రంగంలోని ఔషధ ధరలను తగ్గించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ సెంటర్ యూనియన్ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గత 60 సంవత్సరాల నుంచి సేల్స్ ప్రోడక్ట్ ఎంప్లాయిమెంట్ యూనియన్ ప్రజలకు సంబంధించిన నకిలీ, నాసిరకం మందులను అరికట్టాలని, మందులపై జీఎస్టీని ఎత్తివేయాలన్నారు.




డాక్టర్ రామకృష్ణ, సంతోష్, సీఐటీయూ నాయకులు సురేష్, తదితరులున్నారు.

## మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్

నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లాకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ నిర్మల్ జిల్లా శాఖ ఏర్పాటైంది. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రవీన్ కుమార్, కార్యదర్శిగా రాజశేఖర్, ఆఫీస్ బేరర్లుగా శ్రీనాథ్, ప్రమోద్, శ్రావన్, సందీప్, విజయ్ కాంత్లను ఎన్నుకున్నారు. ఇందులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేష్, ఐఎంఏ అధ్యక్షుడు యు. రామకృష్ణ ఉన్నారు.

## బకాయిలు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు వినతి

**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్‌లో ఉన్న రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి సీతక్కకు నిర్మల్ జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్యం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గున్నాల నరేష్ గౌడ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బకాయిలు రీయంబర్స్మెంట్ విడుదల చేసి ఉద్యోగులను విద్యార్థులను ఆదుకోవాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ఉన్నారు.



## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - సాయుధ బలగాలు, సర్కిల్ పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్

### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



**మందమర్రి టౌన్, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**

రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఓటర్లు భయభ్రాంతులకు లోను కాకుండా స్వచ్ఛందంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, నమ్మకం కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలు, సర్కిల్ పోలీసులతో కలిసి బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పట్టణంలో కవాతు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి అశోక్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, సర్కిల్ పోలీసులతో కలిసి ఆదివారం మందమర్రి మార్కెట్ లోని ప్రధాన కూడళ్లలో మొదలైన ఫ్లాగ్ మార్చ్ పట్టణ సర్కిల్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. కవాతు అనంతరం పోలీస్ స్టేషన్ లో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఏవైనా మీ దృష్టికి వస్తే వెంటనే 950 నెంబర్ కి పిర్యాదు చేస్తే, పోలీసులు త్వరితగతిన హాజరై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని, అందుకు ప్రజలందరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు ఎస్ రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ లతో పాటు 100 మంది కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కదిలి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి సీతక్క

**నిర్మల్ ప్రతినిధి మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

దిలావర్పూర్ మండలంలోని సుప్రసిద్ధ కదిలి శ్రీ మాతన్నపూర్ణ పాపహరేశ్వరుని ఆలయంను ఆదివారం మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమెతోపాటు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, ఆత్రం సుగుణ, ఆత్రం భాస్కర్ ఉన్నారు.



# లారీ యజమానుల డిమాండ్ల పరిష్కారానికి సిద్ధం

**-13 డిమాండ్లలో 10 డిమాండ్లు పరిష్కారం-ఎస్పీఎం జనరల్ మేనేజర్ ఎమ్.ఎస్ .గిరి**



**కాగజ్ నగర్ ,మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ పేపర్ మిల్లులో లారీ యజమాల డిమాండ్ల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎం .ఎస్.గిరి తెలిపారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్లబ్బులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 13 డిమాండ్లలో 10 డిమాండ్లు పరిష్కారమైనట్లు తెలిపారు. పలమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఆధ్వర్యంలో ఇరుపక్షాలు కూర్చొని చర్చించినట్లు తెలిపారు. సిర్పూర్ పేపర్ మిల్లుకు అందుబాటులో బల్లార్షా పేపర్ మిల్, ఆంధ్ర పేపర్ మిల్, ఏపీ రేయన్స్ పేపర్ మిల్లులో ట్రాన్స్పోర్ట్ చార్జీలపై అధ్యయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ నష్టాల్లో వెళ్లకుండా, మార్కెటింగ్ రంగాలపై అధ్యయనం చేసి లారీ యజమానుల డిమాండ్లను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. పంతాలకు పోకుండా లారీ యజమానులు తనుకు సహకరించాలని కోరారు. గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో జిల్లా కలెక్టర్ ,ఆర్డీఓ సమక్షంలో జరిగే చర్చలు ఫలితాలు ఇచ్చాయని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తక్కువ ధరకే మార్కెట్లో నాణ్యమైన పేపర్ ను ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. పోటీ మార్కెట్లో తట్టుకొని, కార్మికులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అలాగే పేపర్ మిల్లులో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని, విద్య ,వైద్య, సంక్షేమ రంగాలను విస్మరించారని ప్రశ్నించగా ఈ విషయాలను మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం లారీ యజమానుల డిమాండ్ల పరిష్కారం పైనే దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పేపర్ మిల్లు సీనియర్ మేనేజర్ రమేష్ రావు పాల్గొన్నారు.

## భైంసాలో పోలీసుల కవాతు



**నిర్మల్ ప్రతినిధి మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భైంసా పట్టణంలో పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు. ఎఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ బలగాలతోపాటు స్థానిక పోలీసులు పురవీధుల్లో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ సిఐ రాజా రెడ్డి, ఎస్ఐ షరీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ నంది పురస్కారం అందుకున్న నిర్మల్ యువతి



**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని గొల్లపేటికి చెందిన సరిత ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి స్వర్ణ నంది పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారం అందుకున్న సరితను నృత్య శిక్షకురాలు ఏలేటి అంజలి రెడ్డి నిర్మల్ పట్టణ వాసులు అభినందించారు. ఇప్పటికే ఆమె పలుచోట్ల అత్యుత్తమ ప్రదర్శనలను అందించి అనేక అవార్డులను అందుకున్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కార సదస్సు



**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో పెన్షనర్ల భవన్‌లో ఆదివారం జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వారి సమస్యల పరిష్కార సదస్సుకు హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంని మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నునెల శ్రీనివాస్ ఆచార్య మరియు సంకల్ప సొసైటీ మెంబర్స్. జిల్లా కేంద్రంలో గల సంకల్ప సొసైటీ వారి యొక్క సమస్య లను పరిష్కరించాల్సిందిగా వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఇందులో సొసైటీ నాయకులు వినోద్ రాము కృష్ణ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీలో విఫలమవుతున్న సింగరేణి యజమాన్యం

**- మెడికవర్ హాస్పిటల్‌లో గాయపడిన కార్మికుడికి టిఎన్టియుసి నాయకుల పరామర్శ**



**బెల్లంపల్లి టౌన్ మార్చి 24 సూర్య మేజర్ న్యూస్**

ఎస్ ఆర్ పి1 గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన రూఫ్లేసర్ సాదుల సత్యనారాయణ, ని కరీంనగర్ లోని మేడి కవర్ హాస్పిటల్కు తరలించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే సింగరేణి కోలరీస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మని రామ్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు వైస్ ప్రెసిడెంట్ గద్దెల నారాయణ, కంది చంద్రయ్య, పెద్ద పెల్లి పార్లమెంట్ టిఎన్టిసి అధ్యక్షులు దామోదర్, రెడ్డి టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొల్లు మల్లయ్య, ఎండి ముజ్జు కోశాధికారి పెగడపల్లి రాజనర్సు కరీంనగర్ లోని మెడికల్ కవర్ హాస్పిటల్ శనివారం సత్యనారాయణ ని పరామర్శించడం జరిగింది .అతనికి ధైర్యంగా ఉండాలని మెరుగైన వైద్యం అందించాలని మెడి, కవర్ హాస్పటల్ సూపర్డెంట్ ను కలిసి మెరుగైన వైద్యం అందించాలని తోడుగా ఉన్న అతని భార్యకు వసతి గది కల్పించాలని సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగింది. అలాగే టి మణిరాం సింగ్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యం అతనికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునే లాగా చూడాలని కోరడం జరిగింది. ఈ జరిగినటువంటి ప్రమాదాలకు యజమాన్యమే పూర్తిగా బాధ్యత వహించాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరడం జరిగింది. గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని కార్మిక సంఘాలకు సేఫ్టీ కమిటీలకు పిలవాలని యజమాన్యానికి టిఎన్టియుసి డిమాండ్ చేస్తోంది, అని అన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ

**మందమర్రి టౌన్, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**

క్రైస్తవులు తమ పితృదేవతలను ఆరాధించే మట్టల ఆదివారం పండుగ సందర్భంగా మందమర్రి పట్టణంలోని క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను(ఈస్టర్) పురస్కరించుకుని ఆయన అనుభవించిన శ్రమదినాలకు గుర్తుగా నలభై రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసంలోను, దానధర్మంలోను పాల్గొన్నారు.



యేసుక్రీస్తు యెరుషలేములోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి ఆయనకు స్వాగతం పలుకుతారు. ఈ నేపథ్యంలో ఈత ఆకులకు పువ్వులు గుచ్చి బట్టలు పట్టుకొని పురవీధుల్లో ర్యాలీలో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొని మట్టల ఆదివారం నిర్వహించుకుంటారు. ఆదివారం ఉదయం మందమర్రిలో ఈత మట్టలు చేతపట్టి హొసన్న గీతం పాడుతూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉపవాసదీక్షలు ఆఖరి వారానికి చేరుకోవడంతో ఈ వారం రోజులపాటు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు.

**బేతెస్ద మినిస్ట్రీస్ చర్చ్ లో ...**

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ మందిరాలలో మట్టల ఆదివారం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.మట్టల ఆదివారం సందర్భంగా బేతెస్ద మినిస్ట్రీస్ మందమర్రి,పాస్టర్ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలు, పెద్దలు ఎంతో కొలహాలంతో, ఆనందోత్సాహాలతో ఖర్జూర, కొబ్బరి మట్టలతో యేసు రాజుకి జేజేలు కొడుతూ పాటలు పాడుతూ మందమర్రి పుర వీదులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా పాస్టర్ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభువు ప్రయాణం చేసిన రోజునే మట్టల ఆదివారం అని పిలుస్తారని, ఏసుక్రీస్తు పునరుద్ధానం గురించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసి, క్రీస్తు ప్రేమను వివరించి శాంతి సందేశం అందించారు. తదనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

